

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

### -చేవెళ్ళ మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి



ధర్మాసాగర్‌లో మేరీ మట్టీ మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి మట్టిని సేకరిస్తున్న చేవెళ్ళ మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ళ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికలో దేశంలో రాష్ట్రంలో బిజెపి విజయం సాధించడం ఖాయమని చేవెళ్ళ మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలం దర్మాసాగర్ గ్రామంలో మేరీ మట్టీ మేరీ దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మాజీ ఎంపి కోండ విశ్వేశ్వర్ రెడ్డి రానున్న ఎన్నికల్లో బిజెపి గెలిపి ప్రభుత్వంను ఏర్పాటు చేస్తుందన్నారు. దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్న పిఎం మోడీ అద్వర్యంలో దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బిజెపి కౌన్సిల్ సభ్యుడు సన్‌వల్లి ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, నేషనల్ ఎక్స్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాసులు గౌడ్, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, మొయినాబాద్ మండల ఎస్సీ మోర్చా అద్యక్షుడు వెంకటేష్ పాల్గోన్నారు.

## ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో సెప్టెంబర్ 15న నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయ అర్హత పరీక్షకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్ష సజావుగా జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 25 కేంద్రాల్లో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 : 30 నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షకు 5765మంది అభ్యర్థులు అదే విధంగా మధ్యాహ్నం 2 : 30 నుండి 5 గంటల వరకు నిర్వహించే పరీక్షకు 3846 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే కేంద్రాల వద్ద అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చు కోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్స్ అనుమతించకూడదని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించాలని పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, డిటిఓ దశరథ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ జీవరాజ్, ఆర్టీసి డిప్యూటీ మేనేజర్ భిక్షు నాయక్, విద్యుత్ శాఖ ఏఈ రాజగోపాల్ రెడ్డి, పోలీసు సబ్ ఇన్స్‌పెక్టర్ డివిపి రాజు, ట్రాన్స్ పోర్ట్ అధికారి జోసెఫ్‌లు, పాల్గొన్నారు.

## ఆ డజను మంది ఎమ్మెల్యేలే ఫస్ట్ టార్గెట్ !

### -కాంగ్రెస్ రాష్ట్ర కమిటీకి రాహుల్ దిశా నిర్దేశం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలుపొంది ఏడాది తిరగక ముందే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ఓడించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇందుకోసం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గెకు రాహుల్ గాంధీ సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం. అంతేకాకుండా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్కకు దిశానిర్ధేశం చేసినట్లు తెలిసింది. 2018లో తెలంగాణలో 12 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ టికెట్‌పై గెలుపొంది ఏడాదిలోపే బీఆర్ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే అంతేకాకుండా కాంగ్రెస్‌ను బిఆర్ఎస్‌లో విలీనం చేస్తున్నట్లు ఫిరయింపుదారులు అప్పట్లో ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాలని టిపిసిసి నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ ఫీరాయింపుదారులను ముందుగా ఓడిస్తే సమీప భవిష్యత్‌తో ఎవరైనా పార్టీ మారాలంటే వెనకంజ వేస్తారిన అంటున్నారు.

# ఈ ఎమ్మెల్యే మాకొద్దు..

**-మరో సారి ఆనంద్‌కు ఎమ్మెల్యే టిక్కెట్టు ఇస్తే ఓటమి తథ్యం..**
**-ఆనంద్‌ను ఓడగొట్టేందుకు ప్రతి ఓటరు కాళ్ళు మొక్కుతాం..**
**-బీఆర్ఎస్ బహిరంగ సమావేశంలో గళమెత్తిన అసమ్మతి వర్గం..**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్.కొండల్‌రెడ్డి



సమావేశానికి హాజరైన అసమ్మతి నాయకులు, కార్యకర్తలు

**వికారాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్‌లో వర్గ పోరు తారా స్థాయికి చేరుకుంది. ఈ ఎమ్మెల్యే మాకొద్దు.. మరో సారి ఎమ్మెల్యే టిక్కెట్టు ఇస్తే ఓడగొడతాం అంటూ బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు బహిరంగంగా వారి గళాన్ని వినిపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ అత్యధికంగా సిట్టింగు ఎమ్మెల్యేల కు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇవ్వనున్నట్లు ఈ మధ్య జాబితా ను విడుదల చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు సైతం వికారాబాద్ ఎమెమల్యే టిక్కెట్టు ఇవ్వనున్నట్లు కేసీఆర్ విడుదల చేసిన జాబితాలో పేరు ఉండటంతో, వికారాబాద్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే ఆనంద్ అసమ్మతి వర్గం నాయకులు ఒక్కసారిగా సందిగ్దంలో పడ్డారు. పార్టీని వీడలేం..ఆనంద్ గెలుపు నకు కృషి చేయలేం అని భావించి ఎమ్మెల్యే అసమ్మతి వర్గం నాయకులు శుక్రవారం పట్టణంలోని బసంత్ ఫంక్షన్‌హాల్లో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దాదాపు 2 వేల మంది కార్యకర్తలు, నాయకులు హాజరుకావడంపై అసమ్మతి నాయకులకు బలం చేకూరినట్లైంది. దీంతో సమావేశంలో ఎమ్మెల్యే ఆనంద్‌పై ముఖ్య నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. జిల్లా గ్రంథాల మాజీ చైర్మన్ ఎస్.కొండల్‌రెడ్డి మాట్లాడుతూ, సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు టిక్కెట్టు ఇవ్వడంలో అధిష్టానం మరో సారి పునఃరాలోచించాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో కష్టపడి గెలిపిస్తే..తమ నాయకులు, కార్యకర్తలపై లేనిపోని కేసులు పెట్టించారని ఆరోపించారు. ఆనంద్ టిక్కెట్టు విషయంలో అధిష్టానం తీరు మారకుంటే ప్రతి మండలంలో అసమ్మతి నాయకుల సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. ధారూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ జె.హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, తమ నాయకులను కార్యకర్తలపై కేసులు పెట్టించి బెదిరింపులకు గురిచేసిన ఘనత ఎమ్మెల్యే ఆనంద్‌కే దక్కుతుందన్నారు. మర్పల్లి బీఆర్ఎస్ నాయకులు రామేశ్వర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ జెండా మోయని ఆనంద్‌కు పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే టిక్కెట్టు ఇచ్చి గెలిపించడం జరిగింది. గెలిచిన తర్వాత బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ పై గుడ్లు కొట్టినా..ఏ ఒక్క కేసు చేయించలేదని, ఆనంద్ గెలుపునకు కారణమైన తమపై కేసులు పెట్టించడం ఎంత వరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు తో వికారాబాద్ ప్రాంతం 10 ఏండ్లు వెనక్కు వెళ్ళిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే టిక్కెట్టు విషయంలో అధిష్టానం తీరు మార్చుకోక పోతే తాము తలోదారి చూసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు భూమొళ్ళ కృష్ణయ్య మాట్లాడుతూ, దళితబంధు పథకంలో కమీషన్ తీసుకున్న మొదటి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అని ఆరోపించారు. నామినేటెడ్ పదవులు అమ్ముకున్నాడని, బంట్వారం మండల బీఆర్ఎస్ నాయకులు పంది వెంకటయ్య మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆనంద్‌కు ఉన్న ఆస్తులు ఎన్ని..ప్రస్తుతం ఆనంద్ సంపాదించుకున్న ఆస్తులు ఎన్నో నియోజకవర్గ ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు భుజంగరెడ్డి, ఎల్లారెడ్డి, అబ్దుల్ సమద్, రాజేందర్‌రెడ్డి, ఆంజనేయులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌లో చేరికలు

**- మంత్రి మల్లారెడ్డి**
**-కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరికలు**



లాల్‌గడిమలక్‌పేట్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోనూ, మేడ్చల్ నియోజకవర్గంలోనూ జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. గులాబి కండువాలు కప్పి పార్టీలోకి వారిని మంత్రి మల్లారెడ్డి ఆహ్వానించారు. అయితే అనంతారం గ్రామ వార్డు సభ్యులు ప్రవీణ్, బిలాల్ కేశవరం, జగన్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు, రామ్ బాబు, గణేశ్, సాయిబాబు, భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎంపిపి వి.హారికమురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.అనిల్‌రెడ్డి, గ్రామాల సర్పంచులు జామ్ రవి, ఎం.నర్సింహ్మారెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, అదే విధంగ శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. బిజెపి నుంచి ఆకుల వెంకటేశ, కాంగ్రెస్ నుంచి బండి అర్జున్, నేతాజి కాలనీవాసులు ఉప్పల్ నవీన్, వేముల హరిబాబు, నర్సింగ్‌రావు, గుజ్జ సురేశ్, ప్రకాశ్, వేముల రామమూర్తి, శంకర్ పలువురు నాయకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి ఆ గ్రామ సర్పంచు సి.వనజశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో, మున్సిపాల్టీల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఇక మూడోసారి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, సర్పంచు సి.వనజశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు ఇందిరరాజిరెడ్డి, కె.అశోక్, డి.సాయిబాబు, మండల రైతు కన్వీనర్ కె.కృష్ణారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరాఘవేంద్రస్వామి రథోత్సవం

### -ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి



స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ తదితరులు


**కొడంగల్, అగష్టు 1ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని బ్రహ్మణవాడీలో వెలసిన శ్రీ గురురాఘవేంధ్ర స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవ కార్యక్రమం భక్తుల కొలాహలం మధ్య వైభవంగా కొనసాగింది. మూడు రోజుల పాటు కొనసాగుతున్న ఆరాధనోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం స్వామివారికి విశేషంగా అలకరించిన రథంపై స్వామివారిని ప్రతిష్ఠించి రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాధ్‌రెడ్డి, ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవంలో భక్తులు భజన పాటలు ఆలపిస్తుండగా స్వామివారి రథం ముందుకు సాగింది. అనంతరం ఆలయ అర్చకులు అక్కిశ్రీనివాసాచారి, లోకూర్తి జయతీర్ధాచారీల అద్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రివేలల్లో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోధనోత్సవాల సందర్బంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా కొడీడ్ కుటుంబ సభ్యులు, భక్తులు మురారి వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల రూపురేఖలు మారబోతున్నాయి : జడ్పీటీసీ

**కొత్తూర్, సెప్టెంబర్ 1. ప్రభాతవార్త :**

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఇటీవల చేపట్టిన పల్లెబాట గ్రామాలను పరిశీలించారు. అందులో భాగంగా గ్రామాలకు అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సహకారంతో నేడు హెచ్ఎండీఏ నుండి రూ.5కోట్ల నిధులు మంజూరైనట్లు కొత్తూర్ జడ్పీటీసీ సభ్యురాలు ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ తెలిపారు. నిధుల మంజూరు నేపథ్యంలో శుక్రవారం కొత్తూర్‌లో మండలంలోని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద అజాతశత్రువుగా పేరుగాంచిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులకు హెచ్ఎండీఏ నుండి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి షాద్‌నగర్‌లో జరిగిందని, ఇందుకు ఎమ్మెల్యే కృషిని పొగడాల్సిన అవసరం ఉందన్నారు. మరోమారు అంజయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని తదుపరి ప్రభుత్వ మంత్రివర్గంలో చోటు దక్కేలా మనవంతు పాత్ర పోషించాలన్నారు. గ్రామంలో సమస్యల ప్రాతిపదికన, జనాభా ప్రాతిపదికన నిధులను అంతర్గత మురుగుకాల్వల నిర్మాణ పనులకు కేటాయించినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి నిధులు కేటాయింపు జరిగిందన్నారు. ఒక పంచాయతీకి ఎక్కువ, మరో పంచాయతీకి తక్కువ అనే వ్యత్యాసాన్ని చూడొద్దని వారు ప్రజాప్రతినిధులను కోరారు. ఇంకా అవసరమనుకుంటే ఎమ్మెల్యే నిధుల నుంచి మరిన్ని నిధులు కోరుకునే అవకాశం మనకు ఉందని ఈసందర్భంగా సూచించారు. మరో రెండు మూడు వారాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. కొత్తూర్ మండలంలో 92పనులకు గాను రూ.5కోట్లు, ఫరూక్‌నగర్ మండలంలో 92పనులకు గాను రూ.5కోట్లు, నందిగామ మండలంలోని 79 పనులకు గాను రూ.5కోట్ల కేటాయింపులు జరిగినట్లు వారు వివరించారు. ఈకార్యక్రమంలో సిద్దాపూర్ సర్పంచ్ వడ్డే తులశమ్మబాలయ్య, ఇన్ముల్‌నర్వ సర ్పంచి అంజయ్యనాయక్, ఏనుగు మడుగు తండా సర్పంచ్ అరుణరమేష్, గూడూరు సర్పంచ్ సత్తయ్య, మక్తగూడ సర్పంచ్ రాజు, మల్లాపూర్ సర్పంచ్ సాయిలు, మల్లాపూర్ తాండ సర్పంచ్ రవినాయక్, తీగాపూర్ సర్పంచ్ రమాదేవిరమేష్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, పార్టీ యువజన విభాగంగా మండల అధ్యక్షులు శ్రీశైలం, మత్స్యకార సంఘం నాయకులు సురేష్‌ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## అక్రమంగా తరలిస్తున్న ఆవుల లారీని పట్టుకున్న బిజెపి

**-ఏలూరు నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టివేత**
**-ముగ్గురు వ్యక్తుల అరెస్ట్..జియాగూడ గోశాలకు ఆవులు**
**-ఎంపిపి, గోరక్షక్‌దళ్ కార్యకర్తల ఆందోళన**



ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో గోవులను తరలిస్తున్న లారీని పట్టుకున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ప్రవీణ్‌రావు, గోరక్షక్‌దళ్ కార్యకర్తలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

అక్రమంగా ఆవులు, ఎద్దులను తరలిస్తున్న లారీని బిజెపి, గోరక్షక్‌దళ్ నాయకులు పట్టుకున్నారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారిపై శుక్రవారం లారీని ఘట్‌కేసర్ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా యువమోర్చ అధ్యక్షులు పవన్‌రెడ్డిలు లారీని ఆపివేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు నుంచి హైదరాబాద్‌కు కంటైనర్‌లో ఆవులను తరలిస్తున్నారన్న సమాచారంతో గోరక్షక్‌దళ్ నాయకులు, స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఘట్‌కేసర్ బైపాస్ చౌరస్తాలో లారీని అడ్డుకొని చూడగా అందులో క్రూరంగా తరలిస్తున్న ఆవులు ఉన్నాయి. దీంతో కంటైనర్ వద్ద ఎంపిపి సుదర్శన్‌రెడ్డి నాయకులతో కలసి ఆందోళన నిర్వహించారు. లారీలలో అక్రమంగా గోవులను తరలిస్తున్నారని అనేకసార్లు ఫిర్యాదు చేసినా ప్రభుత్వం తరలింపును అరికట్టడంలో అలసత్వం ప్రదర్శిస్తుందని విమర్శించారు. గోవుల తరలింపుపై అడ్డుకుంటున్న గోరక్షక్‌దళ్ సభ్యులపై తరచుగా పోలీసులు కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా పూజించే గోవులను తస్కరించి కోసి గోమాతను మాంసంగా తింటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా గోవుల తరలింపుపై నిఘా పెట్టి అరికట్టాలని ఎంపిపి కోరారు. ఈకార్యక్రమంలో టీటీడి గోసంరక్షక్ సభ్యులు కోటి శ్రీధర్, గోరక్షక్ దళ్ అధ్యక్షులు కాలుసింగ్, దీపక్‌సింగ్, బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, ఉపసర్పంచ్ మాయ నరేశ్, జిల్లా బిజెవైఎం ప్రధానకార్యదర్శి శివనాయక్, ఎస్‌సీ మోర్చ అధికార ప్రతినిధి రావుల శ్రీకాంత్, పోచారం మున్సిపల్ కిసాన్‌మోర్చ అధ్యక్షులు వీరారెడ్డి, నాయకులు సత్యనారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, అనిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈసమాచారం అందుకున్న ఘట్‌కేసర్ పోలీసులు యంనంపేట్ చౌరస్తాకు చేరుకొని 78 గోవులు, ఎద్దులు, దూడలను తరలిస్తున్న కంటైనర్‌ను స్వాధీనం చేసుకోగా కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి ఆవులను హైదరాబాద్ జియాగూడలోని గోశాలకు సురక్షితంగా తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్స్‌పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

### -ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు

### -డిఇఓను కలిసిన జాక్టో నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 1, ప్రభాతవార్త**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద పిఆర్‌టియు టిఎస్ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రోగ్రెసివ్ రికగ్నైజ్‌డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్‌టియు టిఎస్) ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సెప్టెంబరు 1వ తేదీని విద్రోహదినంగ ఉపాధ్యాయులు పాటించటం జరుగుతుందన్నారు. జిల్లాలోని సుమారు 2600మంది ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావటం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాలు కలుగజేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించి అమలు చేయాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఆనంద్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్య సిపిఎస్ అని వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో ఎఒకు వినతిపత్రాన్ని ఆ నాయకులు అందజేశారు.

**..పెన్షన్ పొందటం ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగ హక్కు..జాక్టో**

పెన్షన్ పొందటం ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగ హక్కు అని మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో డిఇఒ విజయకుమారిని కలిసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని జాక్టో నాయకులు డిమాండ్ చేశారు. గత తొమ్మిదేళ్ల నుంచి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాకుండ పోతున్నట్లు జాక్టో నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. డిఎస్‌సి 2003వారికి ఓపిఎస్ వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి కమిటీ వేసి ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద పిఆర్‌టియుటిఎస్ జిల్లా శాఖ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపిన దృశ్యం

## డీఐజీ శ్రీనివాస్‌ను కలిసిన పరిగి సబ్ జైల్ సూపరింటెండెంట్



జైళ్ళ శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ శ్రీనివాస్‌కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన పరిగి జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్

**వికారాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీగా డాక్టర్ శ్రీనివాస్ శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వికారాబాద్, రంగారెడ్డి జిల్లా జైళ్ల డిఎస్పి జి. రామచంద్రం, పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ హైదరాబాదులోని డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఐజి డాక్టర్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ, హైదరాబాద్ రేంజ్ పరిధిలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ, సంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలు ఉన్నాయని, హైదరాబాద్ రేంజ్ లో గల ఒక్క వికారాబాద్ జిల్లా లో తప్ప మిగిలిన అన్ని జిల్లాలలో జైళ్ల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మై నేషన్ పెట్రోల్ బంకులు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు. త్వరలో వికారాబాద్ జిల్లా లో సైతం మై నేషన్ పెట్రోల్ బంక్ ని ఏర్పాటు చేస్తామని అన్నారు. దీనికి సంబందించిన కార్యాచరణ చేస్తున్నామని తెలిపారు. వికారాబాద్ లో జైళ్ల శాఖ యొక్క 100 ఎకరాల భూమిలో ఖైదీల వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే మేకల పెంపకం, గొర్రెల పెంపకం కోసం నిర్మాణాలు చేపడుతున్నామని, 100 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి ప్రణాళికలు రూపొందించామని అన్నారు. త్వరలోనే ఖైదీల వ్యవసాయ క్షేత్రం ప్రారంభించి జైలు నుంచి విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తామన్నారు.

## స్టోన్ మార్కెట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తా
### -మంత్రి మహేందర్ రెడ్డి



**తాండూరు టౌన్ సెప్టెంబర్1,ప్రభాతవార్త :** తాండూర్ ప్రాంతంతో పాటు జిల్లాలోని నాపరాయి వ్యాపారులు సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు ,గర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో తాండూర్ స్టోన్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వారి సమస్యలను మంత్రి మహేందర్ రెడ్డి ఎంపిలకు వివరించారు. వారి సమస్యలను విన్న మహేందర్ రెడ్డి నాపరై వ్యాపారుల సమస్యలు తను పూర్తిగా తెలుసుకొని త్వరలోనే ఎంపి రంజిత్ రెడ్డితో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో ఓం ప్రకాష్ ,సోమని, జుబేర్ లాల, నయీమ్ అప్పు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షలో భర్తీకాని పోస్టులకు కౌన్సిలింగ్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సమగ్ర శిక్షలో భర్తీ కానీ పోస్టులకు ఈనెల 2న కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి తెలిపారు. వివిధ కారణాలతో జిల్లా సమగ్రశిక్షలోని కెజిబివి, యుఆర్ఎస్ పాఠశాలల్లో భర్తీకాని 9 పోస్టులకు ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ఉంటుందని ఇదే నోటిఫికేసన్‌కు సంబంధించి గతంలో కెజిబివి ,యూఆర్ఎస్ పాఠశాలల్లో 62 మందిని ఆయా విభాగాల్లో కాంట్రాక్టు విధానంలో నియమిస్తూ గత నెల 13న నియామక పత్రాలు జారీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ ,పిజిసిఆర్, టిసిఆర్‌టి తదితర పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించి మెరిట్ లిసన్ట విడుదల చేశారు. నియమానికి ప్రభుత్వ ఆమోదం తెలపడంతో జిల్లా విద్యాశాఖ చర్యలు చేపట్టి ఈ మేరకు 1 :3 నిష్పత్తిలో గత నెల 11 ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం 12న తుది ఎంపిక జాబితా విడుదల చేశారు. ఎంపికైన అభ్యర్థుల 13 నాడు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కౌన్సిలింగ్ ప్రక్రియను చేపట్టి 62 మందికి నియామక పత్రాలు అందజేశారు. అయితే ఇందులో కొంతమంది నాట్ విల్లింగ్ లేటర్‌లు, మరి కొంతమంది రెండు పోస్టులకు ఎంపికైన వారు ఒక పోస్టును స్వచ్ఛందంగా రెలిక్విష్మెంట్ ఇవ్వడంలో క్రింది పోస్టులలో ఖాళీలు ఏర్పడ్డాయి.

**వివరాలు :** పిజిసిఆర్‌టి విభాగంలో తెలుగు -1 బాటనీ-1 కెమిస్ట్రీ-1 కామర్స్ -1 గణీతం -1 సిఆర్‌టి విభాగంలో హిందీ -2, బయోసైన్సు-1 గణీతం -1

**గతంలో :** 1:3 ధ్రువపత్రాల పరిశీలన జరిగిన అభ్యర్థుల నుండి తర్వాతి మెరిట్ ఉన్న అభ్యర్థులకు శనివారం నియామకాపు కౌన్సిలింగ్ ఉంటుందని తగిన ఒరిజినల్ ధృవపత్రాలతో ఆయా అభ్యర్థులు మాత్రమే సమీకృత కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి తెలిపారు.

## యువకులు ఓటు నమోదు చేసుకోవాలి
### -తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్,



బంట్వారం మండల కేంద్రంలో ఓటుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్

**కోట్‌పల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త;** 18, సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నాడు బంట్వారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. ఈ ఓటు అవగాహన కార్యక్రమం భారత ఎన్నికల కమిషన్ అదేశానుసారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పది నుండి పదిహేను మంది విద్యార్థులకు ఎలాక్ట్రాన్ లిటరసీ క్లబ్బులు ఏర్పాటు చేసి నోడల్ ఆఫీసర్‌గా ఒక టీచార్ నియమించి పర్యవేక్షించాలన్నారు. నిష్పక్షపాతంగా ఓటర్లు నీతి నిజాయితో ఎటువంటి ప్రలోబలకు లోన్ కావద్దని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ సరళ, కేజీబీవీ ఎస్ఓ శైలజ, ఉపాధ్యాయులు గోపాలక్రిష్ణ, లక్ష్మికాంత్, కల్పన, జ్యోతిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం



**తాండూరు టౌన్ సెప్టెంబర్1,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యమని సర్పంచ్ నారాయణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మండలంలోని జెక్కెపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహకారంతో మంజూరైన ఎస్‌డిఎఫ్ నిధులు రూ.50లక్షల అభివృద్ధి పనుల కేటాయింపు భాగంలో జెక్కెపల్లి గ్రామంలో సిసి రోడ్లు, సైడ్రన్స్ పనులను సర్పంచ్ నారాయణమ్మ పాలకమండలితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహిపాల్, వార్డు మెంబర్స్ ,బిఆర్ఎస్ యువ లీడర్ గణేష్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, రావుల వెంకటయ్య, నర్సింహ రెడ్డి, మల్లేశం, వెంకటయ్య, లాలప్ప, రావుల మల్లప్ప, ఆశవర్కర్, పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మల్కాన్గిరి గ్రామస్తులు

**బషీరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** బషీరాబాద్ మండలం మల్కాన్గిరి గ్రామానికి చెందిన యువకులు శుక్రవారం రోజు మంత్రి మహేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, మైన్స్, భూగర్భ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డికి సైతం మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో ఉప సర్పంచ్ నాగేష్, కాశింపూర్ సర్పంచ్, వార్డు సభ్యుడు, యువకులు బాలకృష్ణ, సురేష్, వెంకట్ రెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.



# డబుల్ బెడ్రూం ఇండ్లను పేదలకే కేటాయించాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ రెడ్డి**
**-ప్రతాప సింగారంలో బిజెపి నిరసన దీక్ష**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను స్థానిక ప్రజలకే ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన దీక్షా శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరై మాట్లాడుతూ స్థానిక మంత్రి మల్లారెడ్డి అసమర్థత వల్లనే ఇక్కడి డబుల్ బెడ్రూం ఇండ్లను స్థానికేతరులకు కేటాయిస్తున్నారని అన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో కమిషన్లను తీసుకుని ఇళ్లను కేటాయిస్తున్నారని అన్నారు. ఇక్కడి పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి తామే నిర్మించినట్లు కేసీఆర్ అబద్దాలు చెబుతూన్నాడని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో దాదాపు 80 వేలకు పైగా ఇండ్ల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని వీరికి ఇండ్లు కేటాయించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. స్థానిక పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించాలని లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు. మేడిపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేపట్టిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని అక్కడి నుండి తరలించారు. బీజేపీ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె. శోభారాణి, మండల పార్టీ బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, నాయకులు బస్వరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారంలో డబుల్ బెడ్రూం ఇండ్లను స్థానిక పేదలకే కేటాయించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

## ఓటరు జాబితాను ఉర్దూలోను ముద్రించాలి
### -ఎంఐఎం తాలూకా అధ్యక్షులు గుల్షన్



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం తాలూకా అద్యక్షులు

**కొడంగల్, అగష్టు 1ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రూపొందిస్తున్న ఓటరు జాబితాను ఉర్దులోను ముద్రించాలని ఎంఐఎం తాలూకా అద్యక్షులు ఎస్కే.గుల్షన్ అన్నారు. శుక్రవారం ఆఇయన విలేకరులతో మాట్లాడుతు రానున్న ఎన్నికల నేపథ్యంలో అధికారులు తయారు చేస్తున్న ఓటరు జాబితాలో ఓటర్ల పేర్లు చూసుకునేందుకు ఇబ్బందులు కలుగకుండా ఉర్దు బాషలో రాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు, అంగ్లం బాషల్లోనే పేర్లు ఉండడంతో ఉర్దు బాషలో సైతం ముద్రిస్తే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉర్దు బాషను రెండో బాషగా గుర్తించడంతో ఓటరు జాబితాలో ఉర్దు బాషలో పేర్లు ఉండేలా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఎండీ. ముర్తుజా, షేక్ రుమాన్, సైఫాన్, అజర్, షేక్‌అబీద్, ముస్తఫా, సర్తాజ్, అర్షద్, అలీం, అమీర్‌హుస్సేన్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో జెఆర్ఎస్ విద్యార్థుల ప్రతిభ





పథకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ జగదీశ్వరి, కోచ్ శివారెడ్డి

**బోడుప్పల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :** అంకితభావం, నైపుణ్యంతో జెఆర్ఎస్ స్కూల్ విద్యార్థులు తైక్వాండోలో విశేషమైన ప్రతిభ కనబరిచి ఉత్తమ ప్రదర్శన చేశారు. బోడుప్పల్‌లోని జెఆర్ఎస్ ఐఎస్ విద్యార్థులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో విజయం సాధించారు. కర్ణాటకలో జరిగిన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులులాస్యశ్రీ, అక్షజ్, హిమశ్రీ, బి.శ్రీనిక, రిత్విక్, నందన్, ఫైజాన్ అలీలను ప్రిన్సిపల్ జగదీశ్వరి అభినందించారు. నిష్ణాతుడైన కోచ్ శివారెడ్డి శిక్షణలో విద్యార్థులు నైపుణ్యం సాధించి పతకాలు గెలిచారన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆమె కోరారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేత

**కొడంగల్, అగష్టు 1ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ తండా ప్రభుత్వ పాఠశాలకు మున్సిపల్ 3వవార్డు కౌన్సిలర్ శంకర్‌నాయక్ సౌండ్ బాక్స్‌ను అందజేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సౌండ్ బాక్స్‌ను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం డి.రాజు మాట్లాడుతు పాఠశాలలో ప్రతి నిత్యం విద్యార్థుల ప్రార్ధనా సమయంలో అవసరమయ్యే సౌండ్ బాక్స్‌ను మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ స్వంత నిధులతో అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ మాట్లాడుతు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల కోరిక మేరకు ప్రార్ధనా సమయంలో అవసరపడే సౌండ్ బాక్స్‌ను అందించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చెర్మేన్ బాబ్యానాయక్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించాలి





కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖ సైన్సు రచయిత, కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సి.వి. సర్వేశ్వర శర్మ

**మేడ్చల్, సెప్టెంబర్ 1. ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే విదంగా ఉపాధ్యాయులు ప్రణాళిక బద్దంగా విద్యనందించాలని ప్రముఖ సైన్సు రచయిత, కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సి.వి. సర్వేశ్వర శర్మ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని వివేకానంద పాఠశాలలో శుక్రవారం సాయంత్రం కోనసీమ సైన్సు పరిషత్ 2858వ మహాసభలు నిర్వయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సైన్సు మనిషిలోని విశ్లేషణా చాతుర్యతను పెంపొందించుతుందని, శాస్త్రీయ ఆలోచనలు విద్యార్థులో పెంపొందించే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. దైనందిన జీవితంలో ఎదురైయ్యే సంఘటనలు వెనుక దాగి శాస్త్రీయ వివరణలు తెలుసుకోవాలని సూచించారు. సైన్సుపై ఆసక్తి పెంచుకుని, దాని వల్ల పొందుతున్న ఉపయోగాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నారాయణ మూర్తి, డైరెక్టర్లు అరుణశ్రీ, అశోక్, వైస్ ప్రిన్సిపల్ హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన కనకదుర్గ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**-ధర్మకర్త కౌన్సిలర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**కొత్తూర్, సెప్టెంబర్ 1. ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తాలో నిర్మించిన కనకదుర్గ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపనకు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రతిష్టాచార్యులు నాగరాజుశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలలు గోపూజతో ప్రారంభమయ్యాయి. యాగశాల ప్రవేశము, విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాసన, దీక్షా స్వీకారము, అఖండ దీప స్థాపన, విగ్రహానికి క్షీరాభిషేకం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ దంపతులు పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ వైస్ చైర్మెన్ దంపతులు, ఎంపీటీసీ రాజేందర్ గౌడ్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. వీరితోపాటు కౌన్సిలర్ ప్రసన్నలతయాదయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్‌గౌడ్, పెంటనోళ్ల యాదగిరి, పెంటనోళ్ల యాదయ్య, నరసింహగౌడ్, కోస్గి యాదయ్య, ప్రదీప్, చింటు, నరసింహ, గోపి తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

# ప్రభుత్వ పథకాలు బిఆర్ఎస్ కండువాకప్పుకునోళ్లకే!

**-చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి ప్రకటించడం సిగ్గుచేటు**
**-ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకుల ఓట్లు మాత్రమే అడుగు**
**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి సవాల్**

**చేవెళ్ళ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** ప్రభుత్వ పథకాలైన దళితబందు, బిసి బందు మరి ఇతర పథకాలన్ని బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నవాళ్లకే ఇస్తాం.. బరా..బర్..ఇస్తాం ఎవరు ఎం అనుకున్న ఫరవాలేదని చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి ప్రకటీంచడం సిగ్గుచెటని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే రానున్నఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులను మాత్రమే ఓట్లు అడుగాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి సవాల్ చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు వర్తింప జేయాల్సిన ఎంపివి ఇలా ఇష్టం వచ్చినట్లు ఎవరు ఎం చేసుకుంటారో చేసుకోండి బిఆర్ఎస్ నాయకులకు మాత్రమే పథకాలను అందిస్తామని ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పాలనను పారదర్శంగా చేపడుతామని పార్లమెంట్ సాక్షిగా పార్లమెంట్‌లో ప్రమాణం చేసిన సంఘతి మర్చిపోయి భాద్యత లేకుండా వ్యవహరించడం ఎంటని ప్రశ్నించారు. గ్రామాలల్లో ఓట్లు అడుగేందుకు వస్తే ప్రజలే నీకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అధికారం ఉందన్న గర్వంతో విర్రవీగుతున్న నీకు అధికారం శాశ్వతం కాదు ప్రజలకు చేసిన మంచి పనులే శాశ్వతంగా ఉంటాయని గుర్తుపెట్టుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో గ్రామాలకు ఓట్లు అడిగెందుకు వస్తే ప్రజలు తిర ౦గబడి కోడతారన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
### -జోనల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి




మాట్లాడుతున్న జోనల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధార్యుడ్యాన్ని కలిగిస్తాయని జోనల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో అండర్ 17 బాలికల ఖో ఖో, బాలురకు వాలిబాల్ పోటీల ఎంపికను జోనల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి, పీఈటీ రాధక్రిష్ణ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను డివిజన్ స్థాయి క్రీడల్లో పాల్గొనెందుకు పంపిస్తామని అన్నారు. క్రీడాకారులలో దాగియున నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల పీఈటీలు భాగ్యలక్ష్మి, సూర్య, మహిపాల్, వెంకట్‌రావు, లక్ష్మన్, అంబదాస్, గోపిక, ప్రమోద్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఆజాదీకా అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమం



**తాండూరు టౌన్ సెప్టెంబర్1,ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో పవిత్ర అమృత్ వాటికను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. కావున దేశంలోని ప్రతి గ్రామం నుండి మట్టీ సేకరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా ఆదేశాల మేరకు మేరి మిట్టి మేరా దేశ్ నా భూమి, నా దేశం అనే కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని శుభాష్ నగర్ కాలనీలలో మట్టీ సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మల్లేష్ యాదవ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, తాండూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంతరం లలిత ,కౌన్సిలర్ బలప్ప ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు ప్రశద్ జాదవ్, తాండూరు మండల ఇంచార్జీ పూజారీ పాండు, రమ్య నాయక్, బీరప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి దోమ క్రిష్ణ, పట్టణ ఉపాధ్యక్షుడు మంతటి రాజు, చెన్మిల్ల సతీష్, కార్యదర్శులు, చందు, ప్రకాష్, శివాజీ, భీమేష్ చారి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.




తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు.





భోజన సమయంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



డీటి మహేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నాయకులు

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

### బొంరాస్‌పేట్ మండలంలో...

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సిపిఎస్ విధాన మును రద్దుచేసి పాతపెన్షన్ విధానంను పునరుద్ధరించాలనిబొంరాస్‌పేట్ మండల తాపస్ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్వర్యంలో తహసీల్దార్ వెంకటేష్‌కు వినతిపత్రం అందించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం అమలులలో ఉండ డం, పాతపెన్షన్ విధానం లేకపోవడంతో వారు మానసికక్షోభను గురిఅవు తున్నారని అన్నారు. తాపస్ తరపున సిపిఎస్ విధానం రద్దుచేయాలంటూ ఉన్నత అధికారులు, ప్రజ ప్రతినిధులు, మంత్రులకు ఎన్నోసార్లు వినతిపత్రాలను ఇవ్వడం తోపాటు నిరసనలు కూడా చేయడం జరిగిందన్నారు. అందుచేత మీ ద్వార పైఅధి కారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరం చేయడం కోసం ఈ వినతి పత్రంను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వెం కటేష్, కోశాధికారి సేవ్యానాయక్, వేణుగోపాల్, గౌస్, రాందాస్ పాల్గొన్నారు.

### కొడంగల్ మండలంలో...

**కొడంగల్, అగష్టు 1ప్రభాతవార్త :** కార్పోరేట్ ప్రభుత్వాలు ఉద్యోగల నెత్తిన రుద్దిన సీపీఎస్ భూతం అమలు కాబడి ఎందరో ఉద్యోగ, ఉపాద్యాయులు అసువులు బాసారని రాష్ట్రోపాద్యాయ సంఘం రాష్ట్ర ఉప్యాక్షులు వేణుగోపాల్ అన్నారు. కొడంగల్ మండలంలోని రావులపల్లి బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్రశాఖ పిలుపు మేరకు శుక్రవారం భోజన సమయంలో నిరసన కార్యక్రమంలో పాల్గొని రిటైర్ట్ అయిన వారికి అసరా పెన్షన్ కన్నా హీనంగా నెలకు రూ. 500 లేదా రూ.800 నెలవారి పెన్షన్ చెల్లించబడుతుందని ఇది ఉద్యోగి యొక్క అత్యంత దినమైన పరిస్దితిని బతకలేక దిన దిన గండంగా బతుకులీడుస్తూ ఏ పని చేయలేక బతుకు వెల్లదీస్తున్న దుర్బర పరిస్దితి 30 సంవత్సరాలు ప్రభుత్వానికి ఊడిగం చేసి రిటైర్డ్ అయిన అనంతరం పెన్షన్ కి నోచుకోక, బంధువుల ముందు కన్న పిల్లల ముందు చులకనతో బతుకులు వెళ్ళదీస్తున్న బడుగు జీవి ఉద్యోగ ఉపాద్యాయుల శ్రేయస్సు దృశ్య వెంటనే సీపీఎస్ రుద్దు చేసి పాతపెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలోసంఘం నాయకులు వెంకట్రాములు, రమేష్, తిరుమలేష్, చలం బసంత్ పాఠశాల ఉపాద్యాయ బృంధం పాల్గొన్నారు.

### పెద్దేముల్ మండలంలో..

**పెద్దేముల్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని మండల పిఆర్‌టియు ప్రధానకార్యదర్శి నవీన్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్‌టియు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం మండల పిఆర్‌టియు నాయకులు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలు ధరించి పాఠశాలలకు హజరయ్యారు. అనంతరం పెద్దేముల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తంచేస్తు డిప్యుటి తహసిల్దార్ మహేష్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునురుద్దరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర బాధ్యులు అక్కమహదేవి, ద్యావరి నరేందర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు వెంకట్‌రెడ్డి, గోబ్ర్యా, మండల బాధ్యులు బందెప్ప, రవికాంత్‌రెడ్డి, ప్రాథమిక సభ్యులు శ్రీనివాస్, నర్సిరెడ్డి, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### దోమ మండలంలో..

**దోమ. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి ఇంతకు ముందు ఉన్న ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలని దోమ మండల పిఆర్‌టియు అద్యక్షులు కేశవులు, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సిపిఎస్ విద్రోహదినం సందర్భముగ దోమ తహసీల్‌దార్ పురోషోత్తంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భముగ వారు మాట్లాడుతూ ఉద్యోగులందరికి సెప్టెంబర్ 1 అనేది చీకటి రోజు అని గుర్తు చేశారు. పెన్షన్ బిక్షకాదు ఉద్యోగుల హక్కు అని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాద్యాక్షులు కృష్ణయ్య, వై నర్సిములు, జిల్లా అసోసియెట్ అద్యక్షులు వేణుగోపాల్, ప్రకాశ్, రాములు, శివకుమార్, వీరానందం, నజీర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.